
# కోల్పోయిన ప్రపంచం


పేరూరు బాలసుబ్రమణ్యం



“ఓ నా జీవిత భాగస్వామీ! మరిచిపోలేని మధురమైన ఈ రోజుకు శుభోదయం” దివి నుంచి భువికి దిగి వచ్చిన దేవకన్యలా అభిరామ్ ముందు నిలబడి ప్రేమతో పలికింది చంద్రలత.

“చందూ! ఇంత ఉదయాన్నే లేచి, రెడీ అయి నిద్రలేపుతున్నావ్ ఏంటి విషయం?” అడిగాడు అభిరామ్. చంద్రలత ముఖం వాడిపోయింది. ఊహించిన దృశ్యం అందనంత దూరంగా వెళ్లిపోయింది. తొలి పెళ్లిరోజు తలంటి స్నానం చేసి అందంగా తయారై ఎదుటనిలబడితే ముద్దులతో శుభోదయం పలుకుతాడనుకుంది. గుడికి తీసుకెళ్లి, అటునుంచి అటే ఐమాక్స్ థియేటర్‌లో సినిమా చూపించి మధ్యాహ్నం రెస్టారెంట్‌లో లంచ్ చేసి ఏ పార్కులోనో ఓ చప్టాపై కూర్చుని ఈ రోజంతా హాయిగా మధురస్మృతుల్ని నెమరు వేసుకుందామనుకుంటే ఈయనేంటి ఇలా అంటున్నారు అనుకుంది. బిజినెస్ వ్యవహారాల్లో పడి పెళ్లిరోజును కూడా మరిచిపోయారా? అనే ఆలోచనల్లో పడింది చంద్రలత.

## కథ



''ఏమిటి ఆలోచిస్తున్నావ్?'' అభిరామ్ రెండో ప్రశ్న.

నిజంగానే మరిచిపోయారు. ఈరోజు మ్యారేజ్ డే అన్న విషయాన్ని ఈ బెడ్‌రూమ్‌లో ఏ వస్తువును అడిగినా చెబుతుంది. అలాంటిది ఈయనకే గుర్తులేదు.

''ఇవాళ మన పెళ్లి రోజు! మీరూ స్నానం చేసి రెడీ అయితే గుడికి వెళదామని...!'' ఇంకేం చెప్పలేక మౌనంగా వుండిపోయింది చంద్రలత.

''అప్పుడే సంవత్సరమై పోయిందా? వాట్ ఏ వండర్... అంటే ఈ బంగళా, బెంజ్‌కారు మీనాన్న మనకు కానుకగా ఇచ్చి ఏడాదయిందన్నమాట?'' అన్నాడు అభిరామ్.

'శుభాకాంక్షలు చెపుతాడనుకుంటే కానుకల వయసు చెపుతాడేంటి? వాటిని చూసి తాళికట్టాడని పెళ్లయిన నాలుగు రోజులకే అర్థమైపోయింది. అయినా ఎక్కడో చిన్న ఆశ, అయినా నా భ్రమ గానీ ఆయన మనసనే లాప్‌టాప్‌లో ఏ టైమ్‌కు ఏ ఏరియాలో ఏ వర్క్‌ను పవరున్న ఏ రాజకీయ నాయకుడి చేత్తో టెంకాయ కొట్టి ప్రారంభించాలి? ఏ ఆఫీసరుకు ఏ వ్యసనం వుంది? అతన్ని ఎలా లోబరుచుకొని ఏ కాంట్రాక్ట్ వర్క్ ఎలా సొంతం చేసుకోవాలి? ఏ మినిస్టర్ని ఎన్ని గంటలకు ఎక్కడ మీట్ అవ్వాలో వుంటాయి గానీ, పుట్టినరోజు, పెళ్లిరోజు, భార్యకు కుటుంబం ఎలా గుర్తుంటాయి?' అనుకుంది చంద్రలత.

అభిరామ్ లాప్‌టాప్ అందుకొని ఆ రోజు కార్యక్రమాలు చూసి, ''ప్లీజ్ చందూ! ఏమనుకోకు. ఇవాళ సిటీలో మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ టెండరు పదిగంటలకు. ఈలోపు నేనెళ్లి చిన్నా చితకా కాంట్రాక్టర్లని మేనేజ్ చేసుకొని ఈ వర్క్‌ను ఎలాగైనా దక్కించుకోవాలి'' అన్నాడు.

''అది కాదండీ ఈ ఒక్కరోజైనా...'' అంటూ రిక్వెస్ట్ చేసింది చంద్రలత.

''సారీ చందూ! ఈ వర్క్ సిటీకే కాక స్టేట్ లెవల్లో ఓ ప్రిస్టేజ్ కన్‌స్ట్రక్షన్. ఇది చేజిక్కించుకోగలిగితే మన సంస్థకి నేషనల్ లెవల్లో మంచి పేరొస్తుంది. నువ్వో పనిచేయ్! మన డ్రైవర్‌ను తీసుకొని స్కోడా కారులో గుడికి వెళ్లు. ఆ గుడి ఛైర్మన్‌కు నేను ఫోన్ చేసి చెపుతా. వెధవ ఈ మధ్యనే దేవునికి కిరీటం చేయించాలని అడిగితే యాభైవేలు చందా కూడా ఇచ్చా. వాడే దగ్గరుండి దర్శనం చేయించి పంపుతాడు. ఇంకో విషయం వర్క్ మనకే రావాలని దేవుణ్ణి ప్రార్థించు. సాయంత్రానికల్లా ఆ కాంట్రాక్ట్ నీకు పెళ్లిరోజు కానుకగా ఇస్తా'' అంటూ లేచి హడావుడిగా బాత్‌రూమ్‌లోకి దూరాడు అభిరామ్.

చంద్రలత కళ్లలో సన్నటి కన్నీటి ధార. అలాగే బెడ్‌పై కూర్చుండిపోయింది.

***

నగరు శివారు ప్రాంతంలోని ఓ గ్రామంలో వుండేవాడు అభిరామ్. అది పేరుకు గ్రామమే కానీ అభిరామ్ తండ్రి ఆదికేశవులు వల్ల ఆ గ్రామం జిల్లాలోనే ప్రసిద్ధి.

గ్రామంలో చిన్న చెరువు కాలువ నుంచి సిటీలో పెద్ద పెద్ద ఆఫీసు బంగళాలు కట్టే కాంట్రాక్టర్‌గా ఎదిగిన ఆదికేశవులు హార్ట్‌ఎటాక్‌తో మరణిస్తే తర్వాత తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రస్థాయి టాప్ కాంట్రాక్టర్లలో ఒకడుగా ఎదిగాడు అభిరామ్. తరతరాలకు సరిపడా కోట్ల సంపద వున్నా అభిరామ్ ఎందుకు ఇలా ఇరవై నాలుగు గంటలూ డబ్బుకు తప్ప మరే విషయానికీ విలువ ఇవ్వడో అర్థం కావడం లేదు చంద్రలతకు. ఆ మాటే అభిరామ్‌తో అంటే.... డబ్బే లేని రోజు ఈ స్టేటస్, మనం ఎక్కిడికెళ్లినా మనల్ని గుర్తించే పర్సనల్ ఐడెంటిటీ ఏమీ వుండవు అంటాడు. ఏంటి ఆ పర్సనల్ ఐడెంటిటీ? స్థానిక ఆలయానికి వెళ్లగానే ఆ ఛైర్మన్ వస్తాడు. అభిరామ్‌తో వున్న అవసరం కొద్దీ ఒక దొంగ నమస్కారం చేసి మూలవిరాట్టు దగ్గరకు తీసుకెళతాడు. ఆలయ పూజారి క్యూలో వున్న భక్తులందరినీ ఓ పదినిమిషాలు ఆపి అర్చన చేయించి మంత్రాలు వల్లించి శఠగోపం నెత్తినపెట్టి కుంకుమ ప్రసాదాలు ప్యాక్ చేయించి దేవాలయం బయట వరకూ సాగనంపుతారు. ఇదీ ఒక ఐడెంటిటీయేనా? క్యూలో నిలబడి వుండే సాధారణ భక్తులు ఆ పదినిమిషాలు ఆపేసినందుకు ఛైర్మన్‌నీ, పూజారినీ ఏమీ అనలేక, ఉన్నోళ్లు డబ్బు హోదాతో క్యూలో నిలబెట్టినందుకు మనసులో తిట్టుకుంటూ అసహాయతతో కూడిన కోపంతో చూస్తుంటే దైవం ముందు నిల్చున్నా చేతులెత్తి నమస్కరించడానికి మనస్కరించకపోగా వారి డబ్బులేనితనాన్ని అపహాస్యం చేసినట్టుంటుంది. ఇలాంటి ఐడెంటిటీని ఏ రోజూ కోరుకోలేదే అని ఆలోచిస్తోంది చంద్రలత.

చంద్రలతకు ఒక కోరిక వుండేది. తనూ అందరిలో ఒకరిగా ఈ డబ్బు హోదాలకు దూరంగా తిరుమలకు వెళ్లి సర్వదర్శన క్యూలో కిలోమీటరు దూరం గోవిందా... గోవిందా... గోవింద అంటూ స్వామి నామస్మరణ చేసుకుంటూ ఆ శ్రీవెంకటేశ్వరుని ఏడు కొండలకు జంటగా నడవాలని. ఆ కోరికను అభిరామ్ డబ్బు, హోదాలు మింగేసాయి. చిన్నప్పుడు తండ్రి మంత్రి కావడం వలన సెక్యూరిటీ ప్రాబ్లమ్ వలన తీరని కోరిక అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ తీరని కోరికగానే మిగిలిపోయింది.

అభిరామ్ స్నానం చేసి డ్రెస్సింగ్ టేబుల్ దగ్గరకు వెళ్లి డ్రసప్ అయి ''ఏంటి చందూ ఇంకా ఆలోచిస్తున్నావ్?'' అని అడిగాడు.

ఆ మాటతో ఆలోచనల నుంచి బయటపడిన చంద్రలత పైట చెంగుతో కళ్లద్దుకొని ''ఈ రోజైనా గుడికొచ్చి నన్ను ఇంటి దగ్గర వదిలివెళ్లండి ప్లీజ్!!'' అంటూ చివరి సారి అర్థించింది.

''ఐయాం వెరీ సారీ నువ్వు వెళ్లి వచ్చేయ్! బై!'' అంటూ తిరిగి సమాధానం కోసం కూడా ఎదురు చూడకుండా లాప్‌టాప్‌తో బయటపడి మెర్సిడెస్ బెంజ్ కారులో బయలుదేరాడు అభిరామ్.

వేగంగా వెడుతూ వుండగా అప్పుడు

## రొటీన్‌కి భిన్నంగా మరో పోలీస్ సినిమా

అవినీతి వ్యవస్థను ఎదిరించే ఒక నిజాయితీ పరుడైన పోలీసాఫీసరు. ఈ ఇతివృత్తాన్ని మన తెలుగు సినిమా వాళ్ళు ఎంత అరగదీయాలో అంతా అరగదీసారు. ఇప్పుడు దర్శకుడు మన్మోహన్ మరోసారి ఈ ఇతివృత్తంపై సినిమా తీస్తున్నారు. అయితే అందరు దర్శకుల్లాగే ఆయన కూడా ఈ సినిమా 'రొటీన్‌కి భిన్నంగా' ఉంటుందని చెప్తున్నారు: ''ఇది మామూలు పోలీసు కథ కాదు. దీనికి మేం డిఫరెంట్ ట్రీట్‌మెంట్ ఇచ్చాం. ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారన్న నమ్మకం నాకుంది,'' అని దర్శక ఉవాచ. రొటీన్‌కి కాస్త భిన్నమైంది ఇందులో ఏమిటంటే, ఇక్కడ అవినీతి వ్యవస్థను ఎదిరించే పోలీసాఫీసరు ఒకరు కాదు; ఇద్దరు. శ్రీరామ్, ప్రథ్వీరాజ్ ఈ ఇద్దరు పోలీసాఫీసర్లుగా నటిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు తమిళ భాషల్లో నిర్మితమౌతున్న ఈ చిత్రానికి కథానాయికగా కమలినీ ముఖర్జీని ఎన్నుకున్నారు.



ఎదురైంది ఓ సంఘటన. ఒక ముసలి వ్యక్తి కర్ర సహాయంతో నడిరోడ్డులో కారుకి అడ్డంగా, మెల్లగా దాటుతున్నాడు. హారన్ ఎంత మోగించినా ఆ ముసలి వ్యక్తిలో చలనం లేదు. సడన్‌గా బ్రేక్ వేశాడు. కోపంగా కారు దిగి ''ఏయ్ ముసలోడా చూసి దాటక్కర్లే..'' అంటూ దగ్గరకెళ్లాడు. ఇతన్నెక్కడో చూసానే అనుకుని పరిశీలనగా చూసాడు. ఎముకలకు ఎండిన చర్మం కప్పినట్లు డెబ్భైకి పై బడ్డ వయసు. మోకాళ్ల పై భాగానికి చుట్టుకున్న పంచె, ఒక చేతిలో కర్ర, రెండో చేతిలో పాత కాలం నాటి ఇత్తడి క్యారియర్.

అవును అతను అంకయ్యే. పొట్టేళ్ల అంకయ్యే.

''అంకయ్యా! చూసి జాగ్రత్తగా దాటక్కర్లే'' అన్నాడు అభిరామ్.

ఎగుపొద్దు కావడంతో కళ్లలో పడుతున్న ఎండకు చెయ్యి అడ్డం పెట్టుకొని అభిరామ్‌ను ఎగాదిగా చూసి ''ఎవురయ్యా మీరు?'' వణుకుతున్న స్వరంతో అడిగాడు అంకయ్య.

''అంకయ్య! నేను ఆదికేశవులు కొడుకు అభిరామ్‌ను'' గట్టిగా చెప్పాడు అభిరామ్.

''చిన్నెడ్డీ నువ్వా! బాగుండావాబ్బా!'' అని అడిగాడు అంకయ్య.

అభిరామ్ రిస్ట్‌వాచ్ వైపు ఒకసారి చూసుకొని అంకయ్యను వదిలి వెళ్లలేక ''బావున్నాగానీ, ఇలా ఎక్కడికెళుతున్నావ్?'' అని అడిగాడు.

''మీ తోపుండ్లా రెడ్డోల తోపు ఆడికబ్బా!''

''అంతదూరమెందుకెళుతున్నావ్ అంకయ్యా!''

''నా ఆడదానికి గారకాళ్ల పులుసు తీసక పోతాండానబ్బా!'' అని చేతిలోని ఇత్తడి క్యారియర్ చూపించాడు.

తోపు వద్దకెళ్లాలంటే కిలోమీటరు దూరం పాపం ఏం నడుస్తాడు కారులో వదిలేద్దాం, వెళ్లేదెటూ అదే దారి కాబట్టి అనుకుని అంకయ్యను వెనుక సీట్లో కూర్చోమని బయలుదేరాడు అభిరామ్.

అంకయ్య వుండేది అభిరామ్ వాళ్ల గ్రామానికి పక్కనుండే పాతమిట్ట. ఆ మండలంలో పొట్టేళ్ల అంకయ్యని తెలియని వాళ్లుండరు.

పాతమిట్టలో వందజీవాలకు పైగా ఓ మంద యజమాని పొట్టేళ్ల అంకయ్య. చుట్టూ తడికెలు కట్టి అందులో గొర్రెలు, పొట్టేళ్ల అరుపులతో అంకయ్య ఇంటి వైపు వెళితే భలేవింతగా వుండేది. అంకయ్య, అతని భార్య పిల్లలు వాటిని మేపుతూ వృద్ధి చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఒకసారి ఆదికేశవులు జిల్లాలోని ప్రముఖులందరినీ పిలిచి వారి తోపులో ఒక డిన్నరిచ్చాడు. ఆ డిన్నర్‌కు కావలసిన మటన్ కోసం అంకయ్యను పిలిచి అతని మందలోని మంచి కండమీదున్న ఆరు పొట్టేళ్లను తెమ్మని ఆర్డరు వేసాడు. అంకయ్య పొట్టేళ్లు అమ్మేటప్పుడు ఒక కండిషన్ పెట్టాడు. అదేమిటంటే ఆ పొట్టేళ్ల కాళ్లు మాత్రం తనకు ఇచ్చేయాలని ప్రాధేయపడి ఆదికేశవుల్ని ఒప్పించుకున్నాడు. కాళ్ల కోసం ఇంతగా ప్రాధేయపడడం ఏమిటని చిన్న వయస్సులో వున్న అభిరామ్‌కు వింతగా అనిపించింది. ఆ మాటే అంకయ్యను అడిగాడు.

అందుకు అంకయ్య ''చిన్రెడ్డా పొట్టేళ్ల కాళ్లతో చేసుకునే గారకాళ్ల పులుసు అదేనబ్బా! మీరు పాయా అంటారే అదంటే నా ఆడదానికి భలే ఇష్టమయ్యా! అందుకని నేను పొట్టేళ్లు అమ్మేటప్పుడు కాళ్లు మాత్రం ఇయ్యనని ధర చెప్తా. ఇష్టముంటే కొన్నీ లేకపోతే పోనీ'' అని ఖచ్చితంగా చెప్పేసాడు.

భార్య కోర్కె తీర్చడం కోసం వ్యాపారం కూడా వదులకొంటాడా? ఇది సాధ్యమేనా అని ఆలోచించేవాడు అభిరామ్. ఆ తర్వాత కాలేజీ చదువుల కోసం బయటూరు వెళ్లిపోవడంతో ఇక్కడి విషయాలు ఏమీ తెలిసేవీ కావు. చదువు పూర్తి చేసుకొని తిరిగి సొంతూరు వచ్చిన తరువాత కూడా అంకయ్య లాంటి వ్యక్తులను గురించి ఆలోచించే టైమ్ వుండేది కాదు. తండ్రి ఆదికేశవులు చేసే వర్కులలో తనూ పాలు పంచుకొని తలమునకలై వుండేవాడు అభిరామ్.

ఒక రోజు ఆదికేశవులు చెల్లెలు ఊరి నుంచి వచ్చింది. సమయానికి ఇంట్లో వర్కర్లు ఎవరూ లేకపోయేసరికి చికెన్ తేవడం కోసం తనే బైక్‌మీద వెళ్లాడు అభిరామ్. చికెన్ సెంటర్ దగ్గర పార్సిల్ చేయించుకుంటుంటే ఒక వ్యక్తి అభిరామ్‌ని చూసి ముఖం చాటేసాడు. పార్సిల్ తీసుకొని ఆ నడివయసు వ్యక్తిని భుజం తట్టి ''ఎవరు మీరు?'' అని అడిగాడు. ఆ వ్యక్తి ఇటు తిరగగానే అంకయ్యను చూసి అభిరామ్ ఆశ్చర్యపోయాడు.


''అంకయ్య ఏంటి ఇలా అయిపోయావ్? అయినా ఇక్కడెందుకున్నట్లు? నన్ను చూసి దాక్కోవడం ఎందుకు?'' అని అడిగాడు.

''ఏం జెప్పమంటావు చిన్రెడ్డా! నా గురించి, నా ఇంటి గురించి నీకు తెలవందేంగాదు. ఇద్దరు ఆడబిడ్డలలో పెద్దబిడ్డ మనువుజెయ్యడానికి మందలోని పది జీవాల్ని అమ్మినానా? రెండో బిడ్డని పక్కూర్లో తొండోడికి ఇచ్చి పెండ్లి జేసినానా? వోడికి బతకడానికి ఏమీ ఆధారం లేకపోతే గుంపులో ఆరుగొర్లు, రెండు పొట్టేళ్లు ఇచ్చినానా! ఇంక ఇద్దురు మొగబిడ్డల్ని నేను, నా ఆడది కళ్లల్లో పెట్టుకోని సాకినామా! అయినా ఏం లాభం? ఇద్దరికి మనువు జేసినామో లేదో పెండ్లాం మాటలిని మాతో గొడవపడి మాకు నాలుగు జీవాలిచ్చి మిగిల్ని మందంతా వోళ్లిద్దరు పంచుకోని అత్తగారిండ్లకి ఇల్లటీ ఎళ్లిపోతిరి. బిడ్డలు దూరమైన దిగులుతో నా ఆడది మంచానపడే!''

''ఇప్పుడెక్కడుంది బాగుందా లేదా?'' మధ్యలో ఆతృత కొద్దీ అడిగాడు అభిరామ్.

''బాగానే వుండాది చిన్రెడ్డా! వున్న నాలుగు జీవాల్ని అమ్మేసి నా ఆడదానికి ఖర్చుపెట్టినా తల్లి అట్టా మంచాన పడి వుండాదని తెలిసి ఆడి బిడ్డలు కుయ్యో మొర్రో అని అంగలార్చినారు గానీ, పేణంగా చూసుకున్న ఆ నా కొడుకులు మాత్రం ఇటేడా తిరిగి మల్లి చూడ్లే! అట్టా నా కొడుకుల్ని నమ్ముకోని జీవాల్ని బతుకుల్ని పోగొట్టుకున్నే నబ్బా'' అని బాధనంతా చెప్పుకున్నాడు అంకయ్య

## అక్షయ్ యాక్షన్ మంత్రం



*ఎలాంటి డూప్‌లు రోప్‌లు లేకుండా తన ఫైట్లు, స్టంట్లు తనే చేసుకునే హీరోగా బాలీవుడ్‌లో అక్షయ్‌కుమార్‌కు పేరుంది. సినిమాల్లోకి రాకముందు బాంకాక్‌లో వంటవాడిగా పనిచేస్తూ అక్కడే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాడు. అందుకే నలభయ్యవ పడిలోకి వచ్చినా ఇంకా చెక్కు చెదరని శరీర ధారుడ్యం అతని సొత్తు. 80 అడుగుల క్లాక్ టవర్ నుండి క్రిందకు దూకినా, సముద్రాంతర్భాగంలోకి డీప్-సీ డైవింగ్ చేసినా అతనే చేయగలిగాడు. ఇంత గుండె ధైర్యం వెనుక ఏదైనా రహస్య మంత్రం ఉందా? అని అడిగితే ఇలా చెప్పుకొచ్చాడు, ''నేను స్టంట్లు చేసినప్పుడల్లా నా మనస్సులో ఒక సారి గాయత్రీ మంత్రాన్ని జపిస్తాను. ఈ పవిత్ర మంత్రం ద్వారా సృష్టిలోని శక్తి అంతా మనలో నిక్షిప్తమవుతుందని నేను నమ్ముతాను.'' అంతే కాదు, ఇప్పుడు అక్షయ్ ఈ మంత్రాన్ని తన సహచర నటీనటులకు కూడా నేర్పుతున్నాడు. కొత్తగా ప్రారంభమవుతున్న 'కలర్స్' ఛానెల్‌లో ఒక రియాల్టీ షోలో అక్షయ్ నటిస్తున్నాడు. అందులో పదమూడు మంది అమ్మాయిలు రకరకాల సాహసాలు చేస్తారు. ఇవన్నీ వారు ఎటువంటి సహాయం లేకుండా చేయాలి. అందుకే ఆ స్టంట్లు చేయబోయే ముందు గాయత్రీ మంత్రాన్ని మనస్సులో మననం చేసుకోమని వారిని ప్రోత్సహిస్తున్నాడు అక్షయ్. కానీ పాపం, చెక్ రిపబ్లిక్ నుండి ఇండియా వలస వచ్చిన నటీమణి యానా గుప్తాకు హిందీయే సరిగ్గా రాదు, ఇక గాయత్రీ మంత్రం ఎక్కడ వస్తుంది! అందుకే దగ్గరుండి మరీ ఆమె చేత గాయత్రీ మంత్రం జపించడం నేర్పాడు అక్షయ్!*

''మరి ఇక్కడ ఇప్పుడేం జేస్తున్నావ్'' అర్థం కాక అడిగాడు అభిరామ్.

''అదా! ఈ దినం నా ఆడదాన్ని మనువాడిన రోజబ్బా! దాని కిట్టమైన గారకాళ్లు కొందామంటే రూకెక్కడది? అందుకని నాలుగు రూకలిచ్చి కోడి కాళ్లయినా తీసకపోదామని వొచ్చినానబ్బా. ఇంతలో నిన్ను జూసి నీకు ముఖం చూపియ్య లేక....'' అంటూ కంట నీరు పెట్టుకున్నాడు అంకయ్య.

అదంతా విన్న అభిరామ్ అంకయ్యను ఓదార్చి ప్యాకెట్‌లోని ఓ యాభై రూపాయల నోటు బలవంతంగా చేతిలో పెట్టి బయలుదేరాడు. ఇక అంతే అభిరామ్ మళ్లీ అంకయ్యను చూసిందే లేదు. పాపం ఇద్దరు మగ పిల్లలు వుండి అనాథలా అయిపోయారు అనుకున్నాడు. ఇప్పుడిలా రోడ్డులో కారుకు అడ్డు తగిలాడు. అంకయ్య ఆలోచనలతోనే తోపు వచ్చేసింది. అతన్ని మెల్లగా కారు దిగమని ఓ వందనోటు బలవంతంగా చేతిలో కుక్కి బయలుదేరాడు.

***

అభిరామ్ సాయంత్రానికంతా కాంట్రాక్ట్ సొంతం చేసుకొని సంతోషంగా తిరిగి ఇంటికి బయలుదేరాడు. ఉదయం వెళ్లేటప్పుడు అంకయ్యను డ్రాప్ చేసిన చోటుకు వచ్చాక ఎందుకో తోపు వైపు చూశాడు. ఒక చోట జనం గుంపుగా వున్నారు. అది రెడ్డోరి తోపుకు, పూజారి తోపుకు మధ్యలో రోడ్డుకు ఆనుకొని కొంతదూరంలో వున్న శ్మశానం. ఆ గుంపులోకి కొంతమంది వెళ్లడం, కొంతమంది రావడం జరుగుతోంది. అభిరామ్ మనస్సు ఏదో కీడు ఎంచుతోంది. వెంటనే కారు దిగి చకచకా ఆ గుంపు వైపు అడుగులేసాడు. ఆతృతకొద్దీ ఎదురుగా వస్తున్న ఒక వ్యక్తిని ''అక్కడ ఏమైందీ?'' అంటూ అడిగాడు.

''పాపం ఈ రోజు అంకయ్య పెళ్లిరోజు. వోడి భార్య సచ్చి మూడేండ్లయినా దానికి గారకాళ్లంటే ఇష్టమని ప్రతి ఏడూ దాన్ని పూడ్చిన చోట తలకాడ గారకాళ్ల పులుసు పెట్టేవోడు. పాపం ఏంజేద్దాం కాలమంతే!'' అనేసి వెళ్లిపోయాడా వ్యక్తి.

అంటే అంకయ్య భార్య చనిపోయిందా? మరి ఇప్పుడు ఆ జనమంతా గుంపుగా ఎందుకు వున్నట్లు? అసలు అంకయ్యకు ఏమయింది? ఉదయం నాతోనే కదా వచ్చింది? అంకయ్యను కారులో ఎక్కించుకున్నప్పుడు నా ఆడదానికి గారకాళ్ల పులుసు తీసుకెళుతున్నా అంటే పూజారి తోపులో భార్యాభర్తలు ఇద్దరూ కాపలాకు చేరారేమో అనుకున్నానే. ఈ రోజుల్లో చనిపోయిన భార్యను గుర్తు పెట్టుకోవడమే గొప్ప. అలాంటిది ఆమె కోసం పెళ్లి రోజున పాయా తెచ్చాడా? మట్టిలో కలిసిపోయి మూడేండ్లయినా, తినదని తెలిసినా ప్రతి సంవత్సరం ఆమెకు ఇష్టమైన గారకాళ్ల పులుసును తెచ్చి తలకాడ పెట్టడం నిజంగా గ్రేట్. అంకయ్య గురించి ఆలోచిస్తూనే అభిరామ్ అడుగులు వాటంతటవే పరుగులాంటి నడకతో గుంపు వద్దకు చేరుకున్నాయి.

గుంపులోంచి ఒక ఆడగొంతు ఏడుస్తోంది. బహుశా అంకయ్య కూతురనుకుంటాను.

''నాయినా! గారకాళ్ల పులుసు పెట్టీయమని పొట్టేలు కాళ్లతో తెల్లారేకొందికి నాఇంటి కాడికొచ్చి రచ్చేసి చేపించుకోనెళితివే ఇందుకేనా నాయినా! అమ్మకు తినిపియ్యాలని ఆలోకానికే ఎళ్లిపోయినావా నాయినా! నాకు ఒక్క మాటైనా చెప్పకుండా ఎళ్లకపోతివే నాయినా!''

అంటే పెళ్లిరోజు భార్యకు ఇష్టమైన గారకాళ్ల పులుసును తెచ్చి తలకాడ పెట్టి అక్కడే ప్రాణమొదిలాడా! అభిరామ్‌కు ఒక్కసారిగా గుండె ఆగినంత పనయ్యింది.

''నీ కొడుకులు స్మశానానికి మోసుకొచ్చే కష్టం కూడా లేకుండా వొచ్చి అమ్మ పక్కలోనే పడుకున్నేవా నాయినా? అమ్మని మనువాడాలని మనువాడిన రోజే అమ్మ దెగ్గిరికి వెళ్లిపోయినావా నాయినా! ఒక్కసారన్నా అమ్మే కూతురా! అని పిలువు నాయినా'' కన్నకూతురి ఏడుపు కొనసాగుతూనే వుంది.

అభిరామ్ మనసు కకావికలమైపోయింది.

తాళి కట్టిన రోజు నుంచి తనువు కడతేరిపోయే వరకూ జీవిత భాగస్వామికి ఇవ్వాల్సిన స్థానమేంటో తెలియజేసిన అంకయ్య ఎక్కడ? మొదటి పెళ్లిరోజు గుడికి వెళ్లాలన్న అర్ధాంగి చిన్న ఆశను నెరవేర్చలేని నేనెక్కడ? అనుకొని జనంలోకి దూరి డబ్బు, హోదా, గొప్పింటి బిడ్డననే అహం అన్నీ పక్కన పెట్టి ప్రాణం లేని ఆ ప్రేమమూర్తికి చివరిసారిగా రెండు చేతులూ జోడించి నమస్కరించి వెనక్కి తిరిగాడు అభిరామ్. పదడుగులు వేసాక కాలి కింద పళపళమని ఏదో నలిగితే కిందకి వొంగి చూశాడు. తను అంకయ్యకు ఇచ్చిన వందరూపాయల నోటు. చేతిలోకి తీసుకొని మడతవిప్పి చూసాడు. తన కళ్లముందు ఆ నోటు కనపడకపోగా తన ప్రపంచమే చంద్రలతయ్యై కనపడుతోంది.

*

## నిబంధనల సడలింపు

నిన్న మొన్నటి వరకూ తన చిత్రాల్లో ముద్దులకు, బికినీలకూ ససేమిరా అన్న ప్రియాంకా చోప్రా ఇప్పుడు తన నిబంధనలను సడలించుకుంది. కరన్ జోహార్ నిర్మాణంలో వస్తున్న లేటెస్టు చిత్రం 'దోస్తానా'లో బికినీలో కనిపించబోతోంది. అభిషేక్ బచ్చన్, జాన్ అబ్రహం స్నేహితులుగా నటిస్తోన్న ఈ చిత్రం హాస్య ప్రధానమైన ప్రేమ కథా చిత్రం. బికినీ విషయంలో మనసెందుకు మార్చుకున్నారని అడిగితే ఇలా సమాధాన మిచ్చింది. ''బికినీ ధరించమని నన్ను కరన్ జోహార్ అడగలేదు. అయితే ఈ కథకు సముద్రపు తీరం నేపథ్యం. కాబట్టి బీచ్‌లో బికినీ ధరించడం తప్పనిసరి. నాకేం అభ్యంతరం లేదు. ఎందుకంటే, ఈ చిత్రంలో మిగిలిన వారంతా నా కన్నా పొట్టి దుస్తులు ధరిస్తున్నారు.'' ఇంతే కాదు మరో విషయం కూడా ఉంది. ప్రియాంక ప్రేమలో పడింది. అహా! అప్పుడే 'లవ్ 2050' హీరో హర్మన్ బవేజాకు చెక్ చెప్పేసిందా అనుకోకండి. ఆ సినిమాలో ఒక కంప్యూటర్ యానిమేటెడ్ పాత్ర పోషించిన 'బూ' అనే టెడ్డీ బేర్‌తో ప్రేమలో పడిపోయానంటోంది. షూటింగ్ సమయంలోనే అదంటే ఇష్టపడిన ప్రియాంక షూటింగ్ పూర్తికాగానే నిర్మాతను అడిగి దాన్ని ఇంటికి తెచ్చేసుకుందట. ఇప్పుడు ఎక్కడకు వెళ్ళినా దాన్ని తన తోడుగానే ఉంచుకుంటోందట.

